ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎంకు ఈడీగా పదోన్నతి

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 2: రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ రామగుండం యూనిట్ చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్ కుమార్ ఝాకు ఈడీగా పదోన్నతి లభించింది. హర్యానాలోని పానిపట్ ఎన్ఎఫ్ఎల్ యూనిట్‌కు ఈడీగా శుక్రవారం బదిలీపై వెళ్లారు. ఈయన స్థానంలో ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఓఅండ్ఎంగా ఉన్న ఉదయ్ రాజ్ హన్సాకు ఇన్‌చార్జి సీజీఎంగా బాధ్యతలు అప్పగించారు.. కాగా ఈడీగా పదోన్నతి లభించిన సుధీర్‌కుమార్ ఝాను ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు ఘనంగా సన్మానించారు.

పుట్టమధు పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు2: టీబీజీకేఎస్ నాయకుడు గౌతం శంకరయ్య తల్లి అమృతమ్మ మండలంలోని పెగడపల్లిలో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శుక్రవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వెంట పూదరి సత్యనారాయణగౌడ్, భాస్కర్, మల్లయ్య, శ్రీనివాస్, తిరుపతి, బుర్ర ముత్యాలు, శేషగిరి, పూర్ణచందర్ ఉన్నారు.

మంథని రూరల్, ఆగస్టు 2: మండలంలోని లక్కెపూర్‌కు చెందిన కొండపర్తి రాంబాయి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. వెంట నేతలు తగరం శంకర్‌లాల్, ఏగోళపు శంకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనంతరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బందెల శ్రీనివాస్, మైనార్టీ మండల అధ్యక్షుడు అంగూర్ ఉన్నారు.

బియ్యం వితరణ

ఓదెల, ఆగస్టు 2: ఓదెలకు చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ భూసారపు చిరంజీవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని మల్లికార్జునస్వామి ఆలయ డైరెక్టర్ కనికిరెడ్డి సతీశ్ శుక్రవారం పంపిణీ చేశారు. చింతం మొగిలి, బోగె సదానందం, స్వామి, పైడి, మహేశ్, రమేశ్, వెంకటేశ్, అనిల్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

CHANGE OF NAME
★ K. Ravindar S/o Venkat Reddy (Old Name), H.No. 1-100, Nawabpeta, Chigurumamidi Mandal, Karimnagar Dist, my name was Changed as Kuthuru Ravinder Reddy S/o Venkat Reddy (New Name).
NTK-000

TO-LET
★ కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217

RENT / LEASE
★ అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE
★ అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పకడ్బందీగా స్వచ్ఛదనం-పచ్చదనం

- అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఆగస్టు2: జిల్లాలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పాల్గొన్నా రు. ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు చేపట్టను న్న కార్యక్రమాల షెడ్యూల్‌ను వివరించారు. ఇందులో భాగంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగుకాల్వలు, నీటి నిల్వ ప్రాంతాల శుభ్రం, గుంతలు పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు ప క్కాగా నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టిపెట్టాలని కోరారు. దోమల నివారణకు డ్రైనేజీల్లో ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. సమావేశంలో డీఎఫ్‌వో శివయ్య, డీపీవో ఆశాలత, డీఆర్డీవో కే రవీందర్, డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్‌కుమార్ ఉన్నారు.

వర్గీకరణపై 'ఖని' కోర్టులో సంబురాలు

ఫర్టిలైజర్‌సిటీ: ఖని కోర్టులో స్వీట్లు తినిపించుకుంటున్న న్యాయవాదులు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో శుక్రవారం గోదావరిఖని కోర్టు ఎదుట మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నాయకులు పెద్దెల్లి ప్రకాశ్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, నేతలు పులిపాక ప్రవీణ్‌కుమార్, పెర్క మనోహర్, సంతోష్, సంజయ్ కుమార్, చంద్రశేఖర్, సౌజన్య ఉన్నారు. అలాగే ఖని ప్రధాన చౌరస్తాలో బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో అంబేద్కర్, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇక్కడ కోడూరి రమేశ్, బాణబూల స్వామి, గోపగాని నవీన్‌గౌడ్, గుండోయిన భూమన్న, మిట్టపల్లి సతీశ్, సుల్వ లక్ష్మీనారాయణ, కోమల మహేశ్, మచ్చ విశ్వాస్, పిడుగు కృష్ణ, బియ్యాల మహేశ్, పెండెం సత్యనారాయణ, రాకేశ్ ఉన్నారు.

మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 2: వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎలిగేడులో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచారు. న్యాతరి పోచాలు, నారాయణ, కొండయ్య, వినోద్, దుర్గయ్య, చంద్రయ్య, అంజయ్య, లక్ష్మణ్ ఉన్నారు.

కమాన్‌పూర్, ఆగస్టు 2:ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం సాగించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శుక్రవారం కమాన్‌పూర్‌లో ఎమ్మార్పీస్ నాయకులు పాలాభిషేకం చేశారు. 32 యేళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ఇందులో నాయకులు రవీందర్, చిప్పకుర్తి సత్యనారాయణ, మల్యాల తిరుపతి, నక్క శంకర్, మల్లారపు అరుణ్, కుమార్, చంద్రమౌళి, గడప కృష్ణమూర్తి, మచ్చగిరి రాము, పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, పిల్లి చంద్రశేఖర్, లక్ష్మీరాజం, నగునూరి నర్సయ్య, జంగపల్లి పెద్ద శ్రీనివాస్, చిప్పకుర్తి శ్రీనివాస్ ఉన్నారు.

జూలపల్లి, ఆగస్టు 2: జూలపల్లి పాత బస్టాండ్ వద్ద శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ, ప్రధాని మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. అలాగే ఎస్సీ కాలనీలో వేడుకలు నిర్వహించారు. ఇక్కడ సంస్థ మండలాధ్యక్షుడు సీపెల్లి అంజయ్య, మానుమండ్ల సంపత్, మానుమండ్ల శ్రీనివాస్, నెరువట్ల సాగర్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్: మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రామగుండం బల్దియాలో గాడితప్పిన పాలన

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

కోల్‌సిటీ, ఆగస్టు 2: రామగుండం బల్దియాలో పాలన గాడి తప్పింది. అటు డివిజన్‌లో అభివృద్ధి పనులు జరగక..ఇటు అధికారులకు చెప్పుకునే పరిస్థితి లేక కార్పొరేటర్లు సమస్యలపై ఏకరువు పెడుతున్నారు. పది నెలలుగా కౌన్సిల్ సమావేశాలు కూడా లేకపోవడంతో కార్పొరేటర్లు రోడ్డెక్కుతున్నారు. శుక్రవారం బల్దియా ఆఫీసు ఎదుట 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్ కుమార్ బైఠాయించారు. తన డివిజన్‌లో గత కొద్ది రోజులుగా చెత్త సేకరణ ఆటో ట్రాలీ రావడంలేదని, వీధి దీపాలు వెలుగడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ జో క్యం చేసుకొని సోమవారం వరకు ఆటో ట్రా లీ, అదనపు ట్రాక్టర్ ఏర్పాటు చేస్తామని హా మీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గతంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివకుమార్, 25వ డివిజన్ మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు నిరసన తెలిపారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

గంగారంలో సైడ్ డ్రైనేజీని పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 2: దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డీపీవో ఆశాలత అధికారులను ఆదేశించారు. విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో డీపీవో శుక్రవారం గంగారంలో పర్యటించారు. ఈ సందర్భంగా సైడ్ డ్రైనేజీలను పరిశీలించారు. ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని సూచించారు. ఎంపీడీవో రాంమోహనాచారి, ఎంపీవో గోవర్దన్, పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్ ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 2: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డీపీవో ఆశాలత అన్నారు. మండలంలోని మారేడుగొండ గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. పరిశుభ్రత పాటించని కిరాణా షాపును సీజ్ చేసి రూ.10 వేల జరిమానా విధించాలని పంచాయతీ కార్యదర్శి రవిని ఆదేశించారు. ఎంపీవో ఎండీ.ఫయాజ్ ఉన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి: ఈద

కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు2: విష జ్వరాలు ప్రబలుతున్న గంగారంలో అధికారులు స్పందించి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యంపై పట్టించుకోని పంచాయతీ అధికారులపై ఈద ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కలెక్టర్ శ్రీహర్ష, జేసీ అరుణకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నా రు. తన ఫిర్యాదుతో అధికారుల్లో కదలిక వ చ్చిందన్నారు. వెంటనే పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ చేయించాలని, డ్రైనేజీల్లో బ్లీచింగ్ చేయించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామంలో పర్యటించారన్నారు.

పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి

మొక్కను నాటుతున్న శ్యాంప్రసాద్‌లాల్

సుల్తానాబాద్ రూరల్, అగస్టు 2: మండలంలోని పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ అధికారులను అదేశించారు. ఎలిగేడు తహసీల్ ఆఫీసును శుక్రవారం సందర్శించారు. ధరణి సమస్యలు, సర్టిఫికెట్ల జారీ, రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలన్నారు. అనంతరం తహసీల్ ఆఫీసు ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాట్టారు. సమావేశంలో తహసీల్దార్ స్వర్ణ, డీటీ సాయికృష్ణ, ఆర్ఐ జయ ఉన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

రామగిరి, ఆగస్టు 2: మండలంలోని బుధవారంపేట శివారులోని రాజాపూర్ పరిధిలో చేపట్టిన అనుమతి లేని నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవో హనుమనాయక్ అధికారులను ఆదేశించారు. సింగరేణి 88.20 ఎకరాల భూమిలో చేపట్టిన 51 అనధికార నిర్మాణాలపై శుక్రవారం తహసీల్ ఆఫీసులో రెవెన్యూ, సింగరేణి అధికారులతో సమావేశమయ్యారు. రాజాపూర్ కార్యదర్శిని ప్రశ్నించారు. వివరాలు సేకరించాలని నిర్దేశించారు. తహసీల్దార్ రాంచందర్‌రావు, ఎంపీడీవో శైలజ, ఎస్ఐ సందీప్, డీటీ మానస, సీ ఆర్జీ-3 ఎస్ఓటూ జీఎం రఘుపతి, ఎస్టేట్ ఆఫీసర్ ఐలయ్య, ఎస్ఎస్‌వో లక్ష్మీనారాయణ, ఎంపీవో షబ్బీర్, గిర్దావర్లు మహేశ్‌బాబు, నిహారి, రాకేశ్ ఉన్నారు.

నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 2: నేరాలకు పాల్పడిన వారికి జైలుశిక్ష తప్పదని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీ నివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గోదావరిఖని వన్‌టౌన్, రామగుండం పోలీస్‌స్టేషన్ల్‌లో ఏడు నెలల్లో నమోదైన మూడు కేసుల్లో నలుగురు నిందితులకు జీవితకాల శిక్ష పడిందన్నారు. కట్నం కోసం వేధించి గృహిణి హత్యకు కారణమైన గోదావరిఖని హనుమాన్‌నగర్‌కు చెందిన భర్త బిస్సారాజు, అత్త బిస్సా దుర్గమ్మకు, అలాగే వన్‌టౌన్ పరిధిలో నేరస్తుడు గుమ్మడి శ్రీకాంత్ హత్య, దొంగతనం కేసులో జీవితఖైది జైలుశిక్ష పడినట్లు పేర్కొన్నారు. రామగుండంలోని బుబారక్‌నగర్‌లో చెందిన వృద్ధురాలు సమ్మెట బాలమ్మను నగునూరి నరేశ్, సమ్మెట తిరుపత్మపై పాత కక్షలతో హత్య చేసిన నేరంలో నరేశ్‌కు జీవిత ఖైది శిక్ష పడినట్లు తెలిపారు.

నూతన కార్యవర్గం

ముత్తారం, ఆగస్టు 2: మండల ఫొటో ఆండ్ వీడియో గ్రాపర్ల సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వైద్య రాజేందర్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా తిర్రి శ్రీనివాస్, కోశాధికారిగా సముద్రాల రాజేందర్ ఎన్నికయ్యారు. వీరిని సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇక్కడ కుమార్, శంకర్, స్వామి సభ్యులు ఉన్నారు.

బోనాల వేడుకలు

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 2:పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్‌లో ఆషాఢ బోనాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెత్తిన బోనాలతో సందడి చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి బోనాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

సాందీపని ప్లే స్కూల్‌లో..

ధర్మారం,ఆగస్టు2: ధర్మారంలోని సాందీపని ప్లే స్కూల్‌లో శుక్రవారం బోనాల వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ పూస్కూరు రామారావు, హెచ్ఎం పాములపర్తి శ్రీనివాస్ విద్యార్థులకు బోనాల విశిష్టతను వివరించారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో ఆకట్టుకున్నారు.

శుభ్రతతో వ్యాధులు దూరం

మంథని, ఆగస్టు 2: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి అన్నారు. ఫ్రైడే.. డ్రైడేలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా, పోలీస్‌స్టేషన్‌రోడ్, బస్టాండ్ ఏరియా, ఎస్టీవో కార్యాలయం ఏరియాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహింపజేశారు. కుండీలు, డబ్బాల్లో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. బీసీ హాస్టల్‌ను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. కమిషనర్ మల్లికార్జున స్వామి, కౌన్సిలర్ వీకే రవి ఉన్నారు.

పాలకవర్గానికి సన్మానం

మంథని, ఆగస్టు 2: మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రిమ రమా సురేశ్‌రెడ్డితో పాటు పాలకవర్గానికి బోయినిపేటలో ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం సమస్యల పలు సమస్యలపై చైర్ పర్సన్‌కు వినతి పత్రాన్ని అందించారు. కౌన్సిలర్లు కాయితీ సమ్మయ్య, నక్క నాగేంద్ర శంకర్, గుండా విజయలక్ష్మి, వేముల లక్ష్మి, సబ్బని సమ్మయ్య, పోలు కనకరాజు, పోలు శివ, గుండ రాజు, పోతరవేణి క్రాంతి కుమార్, నరెడ్ల కిరణ్, అట్టెం రాజు పాల్గొన్నారు.

బాలింతలకు తల్లిపాల విశిష్టతను ఫ్లకార్డులతో వివరిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నప్రసన్న

ముర్రుపాలతో రోగనిరోధకశక్తి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 2: పుట్టిన పిల్లలకు అరగంటలోపు ముర్రుపాలు తాగిస్తే రోగనిరో ధకశక్తి పెరుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నప్రసన్న అన్నారు. శుక్రవారం ఎంసీహెచ్‌లో తల్లిపాల ప్రాముఖ్యతపై బాలింతలకు అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు ఆరు మాసాల పాటు తల్లీ పాలు పట్టించాలని సూచించారు. ఆరు మాసాలు దాటిన తర్వాత పౌష్టికాహారం అందించాలని, తల్లీ పాలు పట్టించే విధానాన్ని ఫ్ల కార్డులతో అవగాహన కల్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమ, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ అనిల్, సీడీపీవో కవిత, సీహెచ్‌వో దయామని, ఎస్వో సాలమ్మ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ ప్రేమలత, కో ఆర్డినేటర్ అరుణ, సఖీ కోఆర్డినేటర్ స్వప్న ఉన్నారు.

తల్లిపాలతో శిశువుకు ఆరోగ్యం

కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు 2: పుట్టిన వెంటనే శిశువుకు తల్లి పాలు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు, పుట్టిన ప్రతి శిశువు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తల్లిపాల విశిష్టతను తల్లులకు వివరించారు. గర్భిణులకు సీమంతంతో పాటు, చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. టీచర్లు సుమలత, హాజీరా, స్వరూప, వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ధర్మారం,ఆగస్టు 2: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఖిలావనపర్తి 1, 2, కటికెనపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించా రు. కటికెనపల్లిలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ బ్లాండీనా, డాక్టర్ గౌతమ్ హాజరై తల్లిపాల విశిష్టతను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు మద్దునాల లక్ష్మి,సామల శ్రీలత, ఆవుల అరుణ, శేరి లక్ష్మి, మానుపాటి రజిత, కటికెనపల్లి సీఎస్ హెచ్ఎం మోతీలాల్, ఏఎన్ఎంలు రాజమణి, స్వరూప ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 2: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని పెద్దపల్లి ఐసీడీఎస్ సీడీపీవో కవిత అన్నారు. పెద్దపల్లి జిల్లా దవాఖానలో గర్భిణులు, బాలింతలకు తల్లి పాల విశిష్టతపై అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు అరగంటలోగా ముర్రుపాలు పట్టాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నప్రసన్న, సీహెచ్ఓ దయామని, ఎస్ఓ సాలమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమ, ప్రేమలత, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ అనిల్, సఖీ కోఆర్డినేటర్ దారవేన స్వప్న, అంగన్ వాడీ టీచర్లు మండల విమల, సులోచన ఉన్నారు.

రామగిరి, ఆగస్టు 2: మండల కేంద్రంలోని శివరాంనగర్‌లో ఉప్పట్ల కేసారం అంగన్‌వాడీ పాఠశాలలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాలు ప్రాముఖ్యతపై బాలింతలకు వివరించారు. సూపర్ వైజర్ పల్లె అనిత, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ఆశ కార్యకర్త సుమలత ఉన్నారు.

ధర్మారం: ఖిలావనపర్తిలో..

లింగనిర్ధారణ చట్టవ్యతిరేకం

పెద్దపల్లి, ఆగస్టు 2: లింగ నిర్ధారణ చట్టవ్యతిరేకమని డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రిజిస్టరైన 31 స్కానింగ్ సెంటర్లలో ప్రతీ స్కానింగ్‌కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాల్సి ఉంటుందన్నా రు. జిల్లాలో జరిగే ప్రసవాల్లో వెయ్యి మంది మగ పిల్లలకు 924 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడేండ్ల జైలు శిక్ష, పది వేల జరిమాన విధించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడునెలల్లో 12స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి 42 ఫారం ఎఫ్‌లను ఆడిట్ చేశామన్నారు. ఐఆర్‌సీఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ స్కా నింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అ వగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటీలో ఒక స్కా నింగ్ సెంటర్ల రిజిష్ట్రేషన్లను రెన్యూవల్‌కు సిఫారసు చేశారు. ఇందులో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటీ డెమోయస్ వెంకటేశ్వర్లు, పీవోఎంహెచ్ఎన్ డాక్టర్ బీ వాణిశ్రీ పాల్గొన్నారు.

రోడ్లపై పూలు చల్లుతూ కామ్రేడ్ల నిరసన

రోడ్లపై పూలు చల్లుతూ నిరసన తెలుపుతున్న నేతలు

కోల్‌సిటీ, ఆగస్టు 2: గోదావరిఖనిలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన కళ్యాణ్‌నగర్‌లో కామ్రేడ్లు కదం తొక్కారు. శుక్రవారం వినూత్న నిరసన చేపట్టారు. శిథిలమైన రోడ్లపై గులాబీ పూలు చల్లుతూ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్ మాట్లాడు తూ బల్దియా అధికారులు, పాలకుల నిర్లక్ష్యానికి కళ్యాణ్‌నగర్ రోడ్లే నిదర్శనమన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుకు నిధులు తెచ్చామని జబ్బలు చరుచుకోవడం మానీ తక్షణమే రోడ్ల మరమ్మతు చేపట్టాలన్నారు. ఇందులో సీపీఐ, ప్రజా సంఘాల నేతలు తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, శనిగరపు చంద్రశేఖర్, మార్కపురి సూర్య, ప్రీతం, రాజయ్య, నవీన్, కరీం, చంద్రయ్య, దేవ య్య, జగదీశ్వర్, జైపాల్‌రెడ్డి, లింగయ్య, విజ య, తిరుమల, రేణుక, రాజమ్మ, రాధమ్మ ఉన్నారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత

రాఘవాపూర్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న డీఆర్డీవో

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 2: మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్‌రాథోడ్ అన్నారు. మండలంలోని రాఘువాపూర్ శివారులో పెద్దపల్లి-మంథని రహదారి వెంట నాటిన మొక్కలను పరిశీలించి ఉపాధిహామీ అధికారులు, సిబ్బందికి పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను రక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ టెక్నికల్ అసి స్టెంట్లు బొంగోని వెంకటేశ్‌గౌడ్, దివ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కట్కూరి సంపత్ తదితరులు ఉన్నారు.

పక్షవాతం బారిన ఇంటి పెద్దదిక్కు


కౌన్సిలింగ్ చేస్తున్న హ్యూమన్‌రైట్స్ సభ్యులు

జ్యోతినగర్, ఆగస్టు 2: ఇంటి పెద్దదిక్కు అనారోగ్యం బారినపడగా భార్య, కొడుకు అలనపాలనా చూడడంలేదు. బాధితుని సోదరుడి ఫిర్యాదు మేరకు హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యులు శుక్రవారం వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అన్నపూర్ణకాలనీకి చెందిన తోట వెంకట్ 20 రోజుల కింద పక్షవాతానికి గురయ్యాడు. కరీంనగర్ దవాఖానలో 15 రోజులు చికిత్స పొందాడు. రెండు రోజుల క్రితం వెంకట్‌ను సోదరుడు కుమార్ రెండు రోజుల క్రితం ఎన్టీపీసీలోని ఇంటికి తీసుకురాగా, వెంకట్ భార్య సంధ్య, కొడుకు సూర్య వద్దని కుమార్‌తో గొడవకు దిగారు. తాము సాదబోమని తేల్చిచెప్పారు. దీంతో కుమార్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌ను ఆశ్రయించగా వారు వెంకట్ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసినా మారలేదు. అప్పులు తీరుస్తేనే నాన్నను చేరదీస్తానని కొడుకు సూర్య చెప్పాడు. వెంకట్‌కు హ్యూమన్ రైట్స్ సభ్యులు భోజనం అందించి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఇక్కడ వీఏసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మాదాసు శ్రీకాంత్ యాదవ్, ప్రొటెక్షన్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి సంతోష్ ఉన్నారు.

డీఎస్సీకి 451 మంది..

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 2 : డీఎస్సీ-2024 పరీక్షకు శుక్రవారం 550 మంది అభ్యర్థులకు గానూ 451 మంది హాజరైనట్లు డీఈవో మాధవి తెలిపారు. జిల్లాలోని మంథని జేఎన్టీయూ సెంటర్‌లో 163 మంది, పెద్దపల్లి మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో 141, పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజీలో 147 మంది పరీక్షలు రాశారని వెల్లడించారు.

దరఖాస్తు చేసుకోండి

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 2: పెద్దపల్లిలోని ఐటీఐలో ఈ విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల ప్రవేశాల కోసం మూడో విడుత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్/ కన్వీనర్ బుసిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ మెమో, బోనఫైడ్, కాస్ట్, ఆధార్, టీసీ ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ ఫీజు రూ.100 చెల్లించి iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు గడువు ఉన్నదన్నారు.

పెద్దపల్లి సీఐపై బదిలీ..

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 1: పెద్దపల్లి సీఐ రాపర్తి కృష్ణను మల్టీజోన్‌లో రిపోర్టు చేయాలని, రాజన్న సిరిసిల్ల సీసీఎస్ సీఐగా పనిచేస్తున్న కే. ప్రవీణ్‌కుమార్‌ను పెద్దపల్లికి బదిలీ చేస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువరించారు. గురువారం రాత్రి మల్టీజోన్‌లో పలువురు సీఐల బదిలీలు పలు విమర్శలకు దారితీస్తున్నాయి. అతి తక్కువ సమయంలో పెద్దపల్లి సీఐగా పనిచేసిన కృష్ణ ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అలాంటి సీఐని కేవలం ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే ప్రవీణ్ కుమార్‌ను పెద్దపల్లికి తీసుకువస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

అరెస్ట్ చేయాలి

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు2: కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ మహేందర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని కాల్వశ్రీరాంపూర్ ప్రధాన రహదారిపై గ్రామస్తులు శుక్రవారం రాస్తారోకో చేశారు. మారుమూల ప్రాంతంలో పనిచేస్తున్న మహేందర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి కారకులను చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మెడికల్ క్యాంపులు

ధర్మారం,ఆగస్టు2: నందిమేడారం పీహెచ్‌సీ డాక్టర్ సుస్మిత పర్యవేక్షణలో శుక్రవారం పత్తిపాక, కొత్తూరు, కటికనపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. పత్తిపాకలో ఇటీవల పలువురు డెంగ్యూ బారిన పడగా క్యాంపు నిర్వహించారు. జ్వరాలు అదుపులోకి రాక పోవడంతో మళ్లీ క్యాంపు ఏర్పాటు చేసి 58 మందికి పరీక్షలు చేసి 14 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. కొత్తపల్లిలో 110 మందిని పరీక్షించి 25 మంది రక్త నమూనాలు సేకరించారు. కటికనపల్లిలో 73 మందికి పరీక్షించి 12 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. చామనపల్లిలో 53 మందిని పరీక్షించి,14 మంది నుంచి రక్త నమూనాలు సేకరించి పెద్దపల్లి దవాఖాన ల్యాబ్‌కు పంపించారు. వైద్యులు అమర్‌నాథ్, గౌతమ్ కుమార్, జ్యోతి, హెచ్ఈవో నరసింహారెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, పీహెచ్ఎన్ విజయలలిత, హెల్త్ సూపర్‌వైజర్ జీవరాణి, జయ, ఎం ఎల్‌హెచ్‌పీ శ్రీలేఖ, అంజలి, హెల్త్ అసిస్టెంట్ అట్ల దామోదర్‌రెడ్డి, ఏఎన్ఎంలు జ్యోతి, అరుంధతి, సుజాత, స్వరూప ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

కోల్‌సిటీ, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంపై జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం ఖని ప్రధాన చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. సుప్రీంకోర్టు తీర్పుతో దళితుల ఐక్యతకు భంగం వాటిల్లుతుందన్నారు. ఇక్కడ నాయకులు పిట్టల వెంకటి, నంది నగేశ్, ఎరుకల లింగమూర్తి, నూకల మొండయ్య, దాసరి రామస్వామి, కొండ కుమార్, లక్ష్మణ్‌రావు, దాసరి రమేశ్, శీలం వెంకటి ఉన్నారు.

వన మహోత్సవం

కోల్‌సిటీ, ఆగస్టు 2: రామగుండంలోని 11వ డివిజన్‌లో వన మహోత్సవం నిర్వహించారు. కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని కృష్ణనగర్, శ్రీరామ యూత్ ఆవరణలో స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఇక్కడ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, నవీన్, కనుమల శంకర్, కోదాటి రాజేశ్వరి, గొర్రె శ్రీనివాస్, సంపత్, చింతల లక్ష్మి, చంద్రయ్య ఉన్నారు.

అవమానించడం సరికాదు

ముత్తారం, ఆగస్టు 2: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం స్థాయిని మరిచి ఆడబిడ్డలను కించపరిచారని ఆక్షేపించారు.